విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 30 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వేల : 2.00



## మా ఇల్లు మాకు కావాలి

### ప్లకార్డులతో చిన్నారుల నిరసన

### హైడ్రాకు వ్యతిరేకంగా రోడ్డెక్కిన చిన్నారులు



**మన వార్త** హైదరాబాద్‌లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా ఆపరేషన్‌పై భాదిత ప్రజలు తీవ్ర ఆందోళనకు దిగుతున్నారు. తమ ఇళ్లను కూల్చవద్దంటూ రోడెక్కారు. ఈ క్రమంలోనే తాజాగా హైదర్శకోటలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో మా ఇండ్లు కూల్చొద్దు అంటూ ప్లకార్డులతో భాదిత కుటుంబాలు, చిన్నారులు నిరసన తెలిపారు. చిన్నారులు మాట్లాడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మా ఇల్లు మాకు కావాలి.. ప్లీజ్ హెల్ప్ చేయండి.. అని ఓ చిన్నారి మాట్లాడిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. మేము రోడ్డున పడతాం.. హైడ్రా ప్లీజ్ మా ఇండ్లు కూల్చొద్దు.. మా పేరెంట్స్ గురించి బాధ అయితుంది.. అంటూ మరో చిన్నారి మీడియాతో మాట్లాడింది. ఈ వీడియోలు వైరల్ కావడంతో కొంత మంది నెటిజన్లు ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిన్న పిల్లలను కూడా రోడ్డెక్కించేలా చేశారని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

## బుల్డోజర్లు ముందు మా మీద

### ఆ తరువాత పేదల ఇళ్ల వద్దకు



**మన వార్త** హైడ్రా బుల్డోజర్లు ముందు మా మీద నుండి వెళ్ళాలి.. అప్పుడే పేదల ఇళ్ల వద్దకు వెళ్తాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా పై కిషన్ రెడ్డి రాగానే బీజేపీ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. పేదలకు అండగా బీజేపీ ఉంటుందన్నారు. ఒకటి రెండు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. బుల్డోజర్ ముందు మా మీద నుండి వెళ్ళాలని.. అప్పుడే పేదల ఇళ్ల వద్దకు వెళ్తాయన్నారు. తెలంగాణ లో హైడ్రా పాపం కాంగ్రెస్ కు తగులుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఇబ్బందులు తలెత్తిన అధికారులతో మీడియా సమావేశం పెట్టి తప్పును కప్పి బుచ్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరా రాజ్యం అంటే పేదల ఇళ్ళు కూల్చడమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపిస్తుందని మండిపడ్డారు. పట్టాలు , లింకు డాక్యుమెంట్స్ , గ్రామా పంచాయితీ అనుమతి ఉందని తెలిపారు. అందులో ఉన్నవారంతా పేదలే అన్నారు. హైడ్రా వల్ల ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమీక్ష చేయాలని బండి సంజయ్ తెలిపారు.

## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి ప్లాన్

### రెడీ చేయండి : కలెక్టర్ ప్రావీణ్య




**మన వార్త** ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్ మెంట్ తోపాటు వివిధ అభివృద్ధి పనులకు సమగ్ర ప్రణాళికను త్వరగా తయారు చేయాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య ఆఫీసర్లను ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్ లో ఎల్కతుర్తి జంక్షన్ నిర్మాణంతోపాటు వివిధ అభివృద్ధి పనులపై కుడా, రెవెన్యూ, మున్సిపల్, ఆర్టీసీ, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సుందరీకరణ పనులకు ప్లాన్ ఉండాలన్నారు. అనంతరం కుడా, జీడబ్ల్యూఎంసీ పరిధిలోని నాలాలు, చెరువులు, ప్రభుత్వ భూములను సర్వే చేసి నివేదిక సమర్పించాలన్నారు. నాలాల ఆక్రమణల తొలగింపు విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలన్నారు. నగరంలో 70కి పైగా ఉన్న చెరువులకు సంబంధించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లపై సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. హనుమకొండ జిల్లా పరిధిలో ప్రభుత్వ భూముల సర్వే కొనసాగుతోందని, వాటికి సంబంధించిన వివరాలతో నివేదికను సమర్పించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. సమావేశంలో గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో వెంకటేశ్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఆర్టీసీ ఆర్ఎం విజయ భాను తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో తొలిసారి ఎలక్ట్రికల్ బస్సులు




**మన వార్త** తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ఎలక్ట్రికల్ బస్సులను కరీంనగర్ లో తొలిసారి ప్రారంభించిన్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. ఆర్టీసీకి ప్రయాణికులే దేవుళ్లు..వారికి సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్త్తున్నారు. కరీంనగర్ కు మొత్తం 70 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు చేశాం.. మొదట విడతగా 33 బస్సులు ప్రారంభించామన్నారు. కాలుష్య రహిత నగరాలే లక్ష్యంగా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తున్నట్లు సజ్జనార్ తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లో మొత్తం 41 సీట్లు ఉంటాయి. వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ కలిగి ఉంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ సిటీ మొత్తం ఎలక్ట్రిక్ వెహికల్స్ నడుపుతామని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

## ఆన్‌లైన్ లోన్ యాప్ వేధింపులకు

### యువకుడు ఆత్మహత్య



**మన వార్త** ఆన్‌లైన్ లోన్ యాప్ వేధింపులకు యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల అనిల్ (29) డిగ్రీ పూర్తి చేసి, ఉపాధి కోసం హన్మకొండలో ఆరు నెలల క్రితం హొటల్ పెట్టాడు. హొటల్ బిజినెస్ సరిగా నడవక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. నెల రోజుల క్రితం ముల్కనూరులో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ మొదలుపెట్టాడు. హొటల్ కోసం 12 లోన్ యాప్‌లలో సుమారు రూ.9 లక్షల వరకు అప్పులు తీసుకున్నాడు. అప్పులు చెల్లించాలంటూ లోన్ యాప్ వేధింపులు ఎక్కువయ్యాయి. లోన్ యాప్ వాళ్ళు తరచూ ఫోన్ చేసి వేధించేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక, శనివారం అర్ధరాత్రి క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. కాగా ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## హరీశ్ రావు బృందానికి

### మూసీ బాధితుల గోడు..



**మన వార్త** మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ యంత్రాంగం మూసీ పరివాహకం వెంట చేపట్టిన ఆక్రమణల తొలగింపు చర్యలతో నష్టపోతున్న బాధితులకు భరోసానిచ్చేందుకు వెళ్ళిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి బృందానికి బాధితులు తమ గోడును వినిపించారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం బండ్లగూడ, హైదర్ షా కోట్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డిలు మూసీ బాధితులను పరామర్శించి వారి సమస్యలు విన్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ సందర్భంగాహరీశ్‌రావు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డికి డబ్బులు లేవు కానీ, మూసీ సుందరీకరణకు లక్షా యాభైవేల కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు. రూ.1500 కోట్లతో మూసీ సుందరీకరణ డీపీఆర్ చేస్తున్నారని.. రూ.150 కోట్లతో కనీస వైద్య సదుపాయాలు కల్పించలేరా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ లేవని, సర్కారు ఆసుపత్రుల్లో మందులు లేవన్నారు. ఏడు నెలల నుంచి మధ్యాహ్న భోజన బిల్లులు రావట్లేదన్నారు. పాలన పక్కనపెట్టి మూసీ సుందరీకరణ అంటూ పేదల ఇండ్లు కూల్చి తుగ్లక్ ప్రభుత్వంలా అయిపోయిందని విమర్శించారు. ప్రజల ఉసురు పోసుకోవద్దని సూచించారు. హైడ్రా పేరుతో బలవంతంగా ఇండ్లు ఖాళీ చేయిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీలో మురికి నీరు రాకుండా చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కూలిపోయిందని అంటూనే అక్కడి నుంచి గోదావరి నీళ్లు తెస్తామంటున్నారని ఎద్దేవా చేశారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## 3 వేల ఉద్యోగాల భర్తీ

### మంత్రి పొన్నం కీలక ప్రకటన



**మన వార్త** తెలంగాణ RTCలో ఉద్యోగ నియామకాలపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో త్వరలో %ు+ూ=ుజ% లో 3వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని దీనికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు వీఆర్స్, కారుణ్య నియామకాలపై దృష్టి పెడతామన్నారు. కరీంనగర్‌లో 33 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దసరా పండగ లోపు ఉద్యోగులకు బకాయిలు లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్లుగా %=ుజ%లో ఉద్యోగులు అదేవిధంగా బస్సుల సంఖ్య కూడా బాగా తగ్గి పోయిందన్నారు. కాలుష్యాన్ని నివారించడంలో భాగంగా హైదరాబాద్ రింగ్ రోడ్డు లోపల డీజిల్‌తో నడిచే బస్సు ఒక్కటి కూడా ఉండకుండా ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ విద్యుత్ బస్సు సర్వీసులు నడపాలన్నదే తమ లక్ష్యమన్నారు. గతంలో కష్టాలను ఎదురుకొన్న ఆర్టీసీ ప్రస్తుతం సొంతగా బస్సులు కొనుగోలు చేస్తుందని వ్యాఖ్యానించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ




**గజ్వేల్ సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ ఆదివారం 4 వ సంవత్సరం 91 రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్ మల్లేశం గౌడ్, లయన్ రాధాకృష్ణ, లయన్ నేతి శ్రీనివాస్,లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతిరోజు ప్రభుత్వ హాస్పిటల్ వద్ద అల్పాహార పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు రామేశ్వర శర్మ హరిత దంపతుల కుమారుడు హృషికేష్ శర్మ జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు బ్రెడ్ అరటి పండ్లు అందజేయడం జరిగిందని, జన్మదిన వేడుకలు జరుపుకున్న హృషికేష్ శర్మకు 20 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రామేశ్వర శర్మ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని మా కుమారుడు హృషికేష్ శర్మ జన్మదిన వేడుకలు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించడానికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు షాకుతో యువకుడు మృతి



**జహీరాబాద్, సెప్టెంబర్ 29 ( మన వార్త)**: విద్యుత్తు షాకు తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన జహీరాబాద్ మండలంలో జరిగింది. జహీరాబాద్ మండలం షేఖపూర్ తండా నివాసి విశాల్ (23) తండ్రి నర్సింగ్ అనే యువకుడు తన పొలం వద్ద బార్ బావి స్టార్టర్ పంపు స్టార్ట్ చేద్దామనే ప్రయత్నంలో విద్యుత్తు శాకు ప్రమాదానికి గురి అయ్యాడు. అక్కడే ఉన్న తండ్రి గమనించి స్థానికుల సహకారంతో ఆసుపత్రికి తీసుకొచ్చే లోపే చనిపోయినట్లు మృతుడి బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, బిఆర్ఎస్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ బాధిత కుటుంబ సభ్యులను కలిసి, ప్రమాద వివరాలు తెలుసుకుని మనోధైర్యాన్ని నింపారు.

# పేదోడి కోసమే పుట్టింది జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



**-మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్**
**సెప్టెంబర్ 29 మన వార్త ప్రతినిధి**
కడ్తాల్ మండల కేంద్రంలో కష్టకాలంలో పేదోడిని ఆదుకోవడం కోసమే జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పుట్టిందని ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు పేదోడి కోసం ట్రస్ట్ సేవలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఈరోజు మండలంలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ట్రస్టు ద్వారా ఒక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున ఆరు కుటుంబాలకు 30000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కడ్తాల్ గ్రామానికి చెందిన సిలివేరు జంగమ్మ సాలార్పూర్ గ్రామానికి. చెందిన కావలి చెన్నమ్మ, కర్రే శివమ్మ, మాస్ట సాయిలు చల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వంపుగూడ గ్రామానికి చెందిన పోతుగంటి భీమయ్య, గొర్ల కిష్టయ్యల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఎంపీటీసీలు ప్రియా రమే సాయిలు మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్ కృష్ణయ్య మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ గ్రామ రైతు సమితి సభ్యులు మంగళపల్లి నరసింహ మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు పంతు నాయక్ బాబా చందు వెంకటేష్ జైపాల్ గోపాల్ నరేష్ ప్రకాష్ కృష్ణయ్య మాధవులు కర్ణాకర్ రాజు కుమార్ రాజేందర్ శ్రీధర్ అర్జున్ రమేష్ సాయిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి




**-కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ కు రిటైర్డ్ కార్మికుల వినతి...**
**మంచిర్యాల్ సెప్టెంబర్ 29 (మన వార్త ప్రతినిధి )**
సింగరేణిలో మూడు నుంచి నాలుగు దశాబ్దాల పాటు సమస్త అభివృద్ధికి పాటుపడినటువంటి రిటైర్డ్ కార్మికు లు పలు సమస్యల సతమతమవుతున్నారని వాటి పరిష్కరించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జన ప్రసాదుకు రిటైర్డ్ కార్మికులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ కార్మికులు సమస్యలు ఏకరూపెట్టారు. 11వ వేదిపోడు పెన్షన్ విధానాన్ని తమకు అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా 11వ రోజు కూడా ఏరియర్స్ కూడా ఇప్పించాలని చెప్పారు. 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా కూడా సకాలంలో ఇచ్చేలా చూడాలన్నారు. అంతేకాకుండా అద్దె ప్రాతిపదికన సింగరేణి క్వార్టర్స్ కేటాయించాలని చెప్పారు. సిపిఆర్ఎంఎస్ వైద్య కార్డుకు నిధులు పెంచాలని చెప్పారు. సింగరేణి వ్యాప్తంగా వేలాదిమంది కాంటాక్ట్ కార్మికులు ఉన్నారని త్వరలోనే కోల్బేట్ కేంద్రంగా సభ నిర్వహిస్తున్నామని దీనికి హాజరు కావాలని కోరారు. ఈ సమస్యలపై జలప్రసాద్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కార్మికుల నాయకులు వాసాల శంకర్ రామ్ రవీందర్ బోలిసెట్ రాజయ్య దాసరి ఎల్లారం రాజేశం నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెకె మహేందర్ రెడ్డి గంభీరావుపేట మండల పర్యటనా



**గంభీరావుపేట సెప్టెంబర్ 29 ,మన వార్త ప్రతినిధి**
రోజున సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌరవనీయులు కెకె మహేందర్ రెడ్డి గంభీరావుపేట పట్టనంతో పాటు మండల పలు గ్రామాల్లో పర్యటించినారు,పర్యాటణలో భాగంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగ బాల్ రెడ్డి, యుండి ఖురేష్, శ్రీగాధ గ్రామానికి చెందిన వడ్ల పెంటయ్య, కొళామద్ది గ్రామానికి చెందిన, భూపతి మైపాల్,చాత్రబోయన రాములు, గంభీరావుపేట గ్రామానికి చెందిన, పల్లె రాములు, బరిగెల బాలకిషన్ , మరియు నాగంపెట గ్రామానికి చెందిన పొత్తూరి బాలనర్సు, ఇ మద్యనె అకాల మరణం చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించారు కెకె ఇసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,మహేందర్ రెడ్డి తొ పాటు రాష్ట్ర బిసి అదికార ప్రతినిధి పర్శహన్మండ్లు, వ్యవసాయమార్కెట్ చైర్మన్ విజయ తిరుపతి, వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, మండల అధ్యక్షులు యుండి హమీద్,జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు యుండి అజాం,అలెరాజం కోట లింగం, గెరుగంటి రాజనర్సు, రాజారాం రెడ్డి, గంగరాజ గౌడ్, బాల్ రెడ్డి, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ మండల బిసి సెల్ అధ్యక్షులు గుర్రం రాజు గౌడ్,నర్మాల లచ్చయ్య పర్శరాములు, రాజ నర్సింహ రెడ్డి, ఎలుక రాజు, గణేష్ భాస్కర్, విఠల్,శేఖర్, యదుల్లా, మల్లయ్య, వెంకటి,రాజ్వీర్,నాంపల్లి, మహేష్, బాబు, మరియు కాంగ్రెస్ శ్రేణులు పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ ఖర్చులతో కార్మికులకు భోజనాలు త్వరలోనే అమల్లోకి తీసుకువస్తాం



**-రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక ప్రసాద్....**
**మంచిర్యాల్ సెప్టెంబర్ 29 (మన వార్త ప్రతినిధి )**
సింగరేణిలో దేశ ప్రగతికి దోహదపడుతున్న సమస్త అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సింగరేణి కార్మికులకు కంపెనీ ఖర్చులతో భోజనాలు ఏర్పాటు చేయిస్తామని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక ఐఎన్టిసి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో విజయదశమి పెద్ద పండుగని కార్మికులు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగను దృష్టిలో పెట్టుకొని కార్మికులందరికీ విజయదశమి నాడు మటన్ చికెన్ తో గనుల డిపార్ట్మెంట్ల వద్ద మంచి విందును ఏర్పాటు చేయించడమే తమ లక్ష్యమని తెలిపారు . సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులతో కలుపుకొని 70 వేల మందికి విందును యాజమాన్యమే ఏర్పాటు చేసేలా కూచేస్తామని పేర్కొన్నారు. ఈ విజయదశమి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో సహా ఇతర మంత్రివర్గ సహచరులు కోల్బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కూడా సింగరేణికి తరలివచ్చి కార్మికులతో కలిసి విందులో పాల్గొనాలనేది తమ ఆకాంక్షాన్ని చెప్పారు. ఈ విషయాన్ని త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని దీనిని అమల్లోకి తెప్పించి యాజమాన్యానికి కూడా ఒప్పిస్తామని చెప్పారు . ఇది ఓ కొత్త ఒరవడికి నాంది పలికినట్టు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రతినిధులు కార్మికులతో కలిసి భోజనాలు చేయడం ద్వారా మంచి సంకేతాలు వస్తాయని వెల్లడించారు. కార్మికులు వరద సహాయంతో పాటు ఇతర విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ అండగా ఉంటున్నారని చెప్పారు. కార్మికుల విందుకు ఎంత నిధులు అయితే అంత ఖర్చు పెట్టడంలో తప్పు లేదని తెలిపారు. తమ యూనియన్ సమస్త అభివృద్ధి కార్మిక సంక్షేమం హక్కులే ధ్యేయంగా ముందుకు వెళుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖాన్ పెల్లి సమ్మయ్య ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య నాయకులు శంకర్రావు సివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాలిగామ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**గజ్వేల్ సెప్టెంబర్ 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ మండలం జాలిగామ ప్రభుత్వ పాఠశాల 2007 – 2008 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు దాదాపు 16 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి చిన్ననాటి మధుర స్మృతులు జ్ఞాపకం చేసుకొని, కష్టసుఖాలను పంచుకున్నారు చిన్న నాడు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించి జ్ఞాపక అందజేశారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అని చిన్ననాడు చదువుకున్న మేమంతా ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఇకనుండి ప్రతి సంవత్సరం ఇలాగే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్సింలు, బాలరాజు,నవీన్ చారి, జనార్ధన్,మురళీ, వేంకట రత్నం, ప్రమీల,రేఖ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే(ఐజేయు)లో చేరిన ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు



**- స్వాగతించిన జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు.**
**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి,సెప్టెంబర్30,(మనవార్త)**
జర్నలిస్టుల పక్షపాతిగా నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే–ఐజేయు)పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. ఆదివారం సూరారం లోని కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 కి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యుజె లో చేరారు. యూనియన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కోటగడ్డ శ్రీనివాస్, పి సాయిబాబాలతో కలిసి ఆయన సభ్యత్వాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకమునుపు నుంచి జర్నలిస్టుల పక్షాన పోరాటం చేస్తున్న సంఘం తమదేనన్నారు. గడిచిన10 ఏళ్ల కాలంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరం మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా జర్నలిస్టుల సంక్షేమానికి మంచి రోజులు రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత, ఇండ్ల స్థలాల కేటాయింపుకై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న జర్నలిస్టుల వివరాల సేకరణకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ ( హెచ్ఎంటీవీ), సాక్షి శర్మ, ఈటీవీ రమణ, టెన్ టీవీ ప్రవీణ్, టీవీ5 ప్రవీణ్, ఐ న్యూస్ భాస్కర్ రెడ్డి,బిఆర్కే న్యూస్ సంతోష్, తదితరులు యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి,యూనియన్ జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి, నాగేంద్ర చారి,రాజు మన తెలంగాణ,లక్ష్మణ్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ చేతుల్లో బాడీ వార్న్ కెమెరాలు వచ్చేసాయి..




**హన్మకొండ సెప్టెంబర్ 29(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)**:డ్రంక్ అండ్ డ్రైవ్ తఖీల సమయంలో మందుబాబులను కట్టడి చేసేందుకుగాను వరంగల్ ట్రాఫిక్ విభాగంలోకి బాడీ వార్న్ కెమెరాలు వచ్చేసాయి..ఇకపై మందుబాబులు తస్మాత్ జాగ్రత్తగా వుండాలని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ తెలియజేసారు. ట్రైసిటి పరిధిలో డ్రంక్ అండ్ డ్రై తనఖీతో పాటు శాంతి భద్రతల పర్యవేక్షణ విధులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి ఎదురయ్యే సమస్యలను దాడులను నియంత్రించి పోలీస్ అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించేందుకుగాను పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయము నుండి మంజూరైన బాడీ వార్న్ కెమెరాలను వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ట్రాఫిక్ అధికారులకు అందజేసారు. కమీషనరేట్ పరిధిలోని మూడు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు మూడు చోప్పున బాడీ వార్న్ కేమెరాలను అందజేయడం జరిగింది. ఇక పై నగరంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు బాడీ వార్న్ కెమెరాలను ధరించి తనీఖీలు చేపట్టడం జరుగుతుంది. తద్వారా తనిఖీల సమయంలో ఎవరైన వాహనదారుడు పోలీసులపై దాడులకు పాల్పడిన, దూషించి, మరేతర విధులను ఆటంకపరిచే విధంగా ప్రవర్తించిన పోలీస్ అధికారి ఒంటి వున్న కెమెరా సంఘటన స్థలంలో జరిగిన వాస్తవాలను చిత్రికరించడం జరుగుతుంది. అలాగే ట్రాఫిక్ అధికారులు తనీఖీల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించేందుకు అనవుగా వుంటుందని ఏసిపి తెలియజేసారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, షూకూర్,నాగబాబుతో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు పాల్గోన్నారు.

# కార్మికుల హక్కులను హరిస్తున్న యాజమాన్యం



**హసన్ పర్తి సెప్టెంబర్ 29(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి ప్రెస్టెస్ కాంక్రీట్ వర్క్స్ యాజమాన్యం కార్మికుల హక్కులను హరిస్తున్నాయని కార్మిక సంఘ నాయకులు గోవనబోయిన సతీష్, తాంగేళ్లపల్లి మహేందర్ తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిని పనిలోకి తీసుకోకుండా, స్థానిక కార్మికులకే పని కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. గత 30సంవత్సరాలనుండి పని చేస్తున్న స్థానిక కార్మికులను కాదని వేరే ప్రాంతాల నుండి వచ్చిన వారిని యాజమాన్యం పనిలో చేర్పించుకొని నిరుపేద కుటుంబాలతో కంపెనీ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని వారు పేర్కొన్నారు. గత 30 సంవత్సరాల నుండి నడుస్తున్న ఈ కంపెనీ మీద ఆధారపడి సుమారు 200 కుటుంబాలు బ్రతుకుతుండేవని తెలిపారు. ఈ మధ్య కాలంలో ఒరిసా నుండి తక్కువ వేతనం చెల్లించి వలస కార్మికులను తీసుకువచ్చి, 18 సంవత్సరాల లోపు, 65 సంవత్సరాల పైబడిన వారితో పని చేయించుకుంటున్నారని తెలిపారు. స్థానిక కార్మికులకు దసరా పండుగకు బోనస్ ఇవ్వవలసి వస్తుందని, దసరా ముందు పనిలోంచి తీసివేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మర్రి శ్రీనివాస్, రేణుకుంట్ల రాజేష్, నద్దునూరి అరుణ్, జన్ను ప్రశాంత్, 30మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఏకశిలా హాస్పిటల్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే



**-ప్రజలకు సిపిఆర్ పై అవగాహన అందించిన వైద్యులు**

**హన్మకొండ సెప్టెంబర్ 29(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హన్మకొండలోని ప్రముఖ ఏకశిల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయం ముందు వరల్డ్ హార్ట్ డే సందర్భంగా వైద్యులు ప్రజలకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె నిపుణులు మాట్లాడుతూ మనిషి ఆహార అలవాట్లు మారుతున్న నేటి సమాజంలో హార్ట్ ఎటాక్ లు వయసుతో సంబంధం లేకుండా అన్ని వయస్సుల వారికి సహజంగా మారిందని అన్నారు. శరీర అవయవాలలో అతి ముఖ్యమైనది గుండె దానిని పరిరక్షించుకోవాలని సూచించారు. గుండె నొప్పులు రాకుండా ఉండాలంటే ఆహారా అలవాట్లలో మార్పులు చేసుకోవడంతో పాటుగా నిత్యం వ్యాయామం చేయడం యోగ లాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. మన దగ్గరలో ఉన్న ఎవరికైనా హార్ట్ ఎటాక్ జరిగితే వెంటనే సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని వైద్యులు సూచించారు.

# కారు బోల్తా ఇద్దరికి గాయాలు...



**శంకరపట్నం, సెప్టెంబర్ 29(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

కారు అదుపుతప్పి బోల్తా పడటంతో ఇద్దరికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గడ్డం కుమారస్వామి (25) చిమ్మని అనుదీప్(23)లు ఇద్దరు ఇండికా కారులో ఆముదాలపల్లి నుండి మొలంగూర్ వైపు వెళ్తుండగా ఆముదాలపల్లి శివారులోని మూలమలుపు వద్దకు రాగానే ఒక్కసారిగా కారు పల్టీలు కొడుతూ రోడ్డు పక్కన పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో గడ్డం కుమారస్వామి అనే యువకునికి తీవ్ర గాయాలు కాగా అనుదీప్ కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుల్ని అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న బ్లూకోట్ పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

# మన్ కీ బాత్ ప్రసంగం వీక్షణ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 29( మన వార్త ప్రతినిధి):**

ప్రధాన మంత్రి దామెదర దాస్ నరేంద్ర మోడి మన్ కీ బాత్ ప్రసంగాన్ని పట్టణంలోని బూత్ నంబర్ 177 లో బిజెపి నాయకులు వీక్షించారు. సభ్యత్వ నమోదు ఇన్చార్జి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, అప్పం మధు యాదవ్, కొండ్లె నాగేష్, ముకుంద సుధాకర్, అప్పల రవీందర్ అయిత ప్రకాష్ తదితరు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు:ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్30,(మనవార్త)**

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం శివ సాయి గార్డెన్ నాగారం లో జరిగిన పోలీస్ రంగారెడ్డి (గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు) పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కుషాయిగూడ హెడ్ మాస్టర్ గా సేవలు అందించిన రంగారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు అని ఆయన అన్నారు. ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేశాడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిన రామాంజనేయ కాలనీ మాజీ సర్పంచి సరిత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29( మన వార్తా ప్రతినిధి )**

భాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి. కూనంనేని సహకారంతో రామాంజనేయ కాలనీ జిపిని అభివృద్ధి చేసుకుందాం. సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాచుంచుపల్లి/కొత్తగూడెం : చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతి తాజా మాజీ సర్పంచ్ సరిత, నాయకులు జ్ఞానమూర్తి, నల్ల రాము తదితరులు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. చుంచుపల్లి మండల పరిధిలో సిపిఐ కార్యాలయం 'రజబ్ అలీ భవన్'లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ పార్టీలో చేరుతున్న ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తులు బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని, తద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధివైపు పయనిస్తుందని, అందుకు పార్టీ శ్రేణులు తమవంతు కృషిని అందించాలని కోరారు. కార్యక్రమంలో చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, నాయకులు మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, రాంజీ, యాంద్ర మహేష్, నగేష్, మేడి అజయ్, బషీర్, ఎర్ర యాకుబ్, ఎండి యాకూబ్, జానకిరామ్, జాఫర్, భాగం మహేశ్వరావు, మాధవరావు, భాగం కృష్ణ, రామారావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..




**– శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ లవన్ కుమార్ స్మారకార్థం.**

**– ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ సహకారంతో..**

**హుజూరాబాద్, సెప్టెంబర్ 29( మన వార్త ప్రతినిధి):** శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ దివంగత లవన్ కుమార్ స్మారకార్థం. ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సహకారంతో హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మైదానం లోహా టోర్నమెంట్ ను ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ టోర్నమెంట్ ను సబ్బని వెంకట్ ప్రారంభించి మాట్లాడారు. లవన్ కుమార్ క్రికెట్ కోచ్ గా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు శిక్షణ ఇచ్చారని గుర్తు చేశారు. చిన్న వయసులోనే లవన్ అందరికీ దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారు. చదువులతో పాటు క్రీడలు ముఖ్యమేనని వెల్లడించారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. సరైన ప్రోత్సాహకం లేక క్రీడల్లో యువకులు రాణించలేకపోతున్నారని చెప్పారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడంలో భాగంగాహా ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో తన తండ్రి సబ్బని సంపత్ స్మారకార్థం అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూరు, పరకాల నియోజకవర్గాల్లో ఈ టోర్నమెంట్ ఉంటుందని పేర్కొన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలనే తన పిలుపు మేరకు వందల మంది యువకులు సామాజిక సేవలో పాల్గొంటున్నారని వెంకట్ వెల్లడించారు. రాష్ట్రంలోని 60 నియోజకవర్గాల్లో దాదాపు 120 కి పైగా సోషల్ మీడియా గ్రూపులలో నిరంతరం అవసరమైన వారికి రక్తం అందజేయడంలో తన టిం సభ్యులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. యువతీ యువకులు రక్తదానం ఆవశ్యకత తెలుసుకోవాలని, రక్తదానం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పదిమందినిహా రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రథమ బహుమతి రూ. 20 వేలు, ద్వితీయ బహుమతిగా 10 వేలు అందించనున్నారు. క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం అనంతరం సామాజికవేత్త వెంకట్ పాఠశాల మైదానంలో గ్రంథాలయ పరిసరాలను, గ్రంథాలయాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమయ్యే యువకులతో మాట్లాడారు. వారికి అవసరం అయ్యే స్టడీ మెటీరియల్ ఉచితంగా 20 సెట్లు అందజేయనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతీ యువకులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మరోచోట భవనానికి నెలకు అవసరమయ్యే రెంటును తాను అందిస్తానని తెలిపారు.

# జోరుగా మద్యం ప్రియులు హుషారుగా బెల్ట్ షాపు యాజమానులు




**–గుడి లేదు, బడి లేదు, బెల్ట్ షాపులకు అడ్డెలేదు.**

**–జాతీయ రహదారులే బెల్ట్ షాపులకు ప్రధానఅడ్డాలు ..!**

**–సంబంధిత అధికారులు మౌనం ఎందుకు..?**

**(బూర్గంపాడు /మనవార్త,29 సెప్టెంబర్,24 )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో పుట్టగొడుగుల్లా దర్శనమిస్తున్న బెల్ట్ షాపులు జాతీయ రహదారులే ప్రధాన లక్ష్యం, మండలంలో నిత్యం రద్దీగా ఉండే గ్రామాలైనటువంటి మొరంపల్లి బంజర, లక్ష్మీపురం అడ్డాగా మారిందా. అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. గుడి లేదు, బడిలేదు, బెల్ట్ షాపులకు అడ్డెలేదు అనేరీతిలోబెల్ట్ షాపుల యాజమాన్యాల తీరు ఉన్నట్టు సమాచారం. అటువైపు వెళ్లాలంటే భయపడుతున్న పాదాచారులు, మహిళటీచర్లు మరియు సామాన్య ప్రజలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంబంధిత అధికారులు మౌనం పాటిస్తున్నట్టు తెలుస్తోంది బెల్ట్ షాప్ యాజమాన్యాలకు అధికార పార్టీ అండదండలు మెండుగా ఉండటంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతున్నట్టు విశ్వాసనీయ సమాచారం ఎటువంటి అర్హతలు లేని ఏకైక వ్యాపారం బెల్ట్ షాపులు దందా లక్షకొట్టు బెల్ట్ షాప్ పెట్టు అంటున్నా వ్యాపారస్తుల వ్యూహాలు . అతి తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే నేపథ్యంలో యువత చూపు బెల్ట్ షాపుల వైపు. ఒక్కొక్క మద్యం బాటిల్ పై బెల్ట్ షాప్ నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే 30 రూ" నుంచి 50 రూపాయల వరకు అదనపు వసూళ్లు చేస్తూ మద్యం ప్రియులని తోడేల్లుల పిడీస్తున్న వైనం, రాత్రి వేళల్లో రేట్లు రెట్టింపుగా పెంచుతున్నట్టు తెలుస్తోంది అధికారులు స్పందించి బెల్ట్ షాప్ నిర్వాహకులపైకొరడా జులిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విరాహత్ అలీకి మంజీరా రచయితల సంఘం సత్కారం



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్30(మనవార్త)**
మంజీరా రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన విరాహత్ అలీ,టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందున సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో జరిగిన మంజీరా రచయితల సంఘం 38వ వార్షికోత్సవ సభలో ఆయనను ఘనంగా సత్కరించి ఆత్మీయత పంచుకున్నారు.నిర్బంధాలను సైతం లెక్కజేయకుండా వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంతో పాటు మంజీరా రచయితల సంఘం కార్యకలాపాలను మెతుకుసీమలో విస్తరింపజేసేందుకు ప్రజా పాత్రికేయుడిగా విరాహత్ అలీ పోషించిన పాత్ర అభినందనీయమని పలువురు కొనియాడారు. మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు కె.రంగాచారీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీం, మంజీరా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి,వ్యవస్థాపక సభ్యులు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, దేవిప్రసాద్,అంజయ్య,తోట అశోక్,అలాజీపూర్ శ్రీనివాస్లతో పాటు సిద్దిపేట జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భూక్య కళ్యాణ్ చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించిన ఆత్మ కమిటీ చైర్మన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29 (మనవార్త ప్రతినిధి)**
సుజాతనగర్ మండలం మర్రి తండా గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన భూక్య కళ్యాణ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య గారు వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బోడ హరినాయక్ గాజుల సీతారామయ్య ఓర్సు ఉపేందర్ బాలు నాయక్ తదితరులు పాల్గొని నివాళులర్పించినారులి

## దేవర2 సినిమాలో ఆ పాత్రకు ఊహించని ట్విస్ట్ ఉండనుందా?




తారక్ కొరటాల శివ కాంబో మూవీ దేవర మాస్ ప్రేక్షకులకు నచ్చడంతో కలెక్షన్ల విషయంలో ఈ సినిమా అదరగొడుతోంది. తారక్ అభిమానులను ఈ సినిమా అంచనాలను మించి మెప్పించిందని చెప్పడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు.అయితే దేవర సినిమాలో సింగప్ప పాత్రలో ప్రకాష్ రాజ్ నటించిన సంగతి తెలిసిందే. సినిమాలో ఆయన కీలకమైన పాత్రను పోషించారని చెప్పడంలో సందేహం అక్కర్లేదు. అయితే దేవర సీక్వెల్ లో సింగప్ప పాత్ర ఫ్లాష్ బ్యాక్ రివీల్ అవుతుందని ఆ పాత్రకు జరిగిన అన్యాయం గురించి కూడా తెలుస్తుందని దేవర పాత్రకు, ఆ పాత్రకు మధ్య ఆసక్తికర సన్నివేశాలు ఉంటాయని సమాచారం అందుతోంది.దేవరలో సింగప్ప పాత్ర సన్నివేశాలను గమనిస్తే ఆ పాత్ర బిహేవియర్ ఒకింత భిన్నంగా ఉంటుంది. ప్రకాష్ రాజ్ పాత్రతో సీక్వెల్ లో మేకర్స్ ఎలాంటి మలుపులు తిప్పుతారో చూడాల్సి ఉంది. దేవర2 సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని 2026 సంవత్సరంలో ఈ మూవీ షూటింగ్ మొదలయ్యే అవకాశాలు ఉన్నాయని కామెంట్లు వ్యక్తమవుతున్నాయి. 2028 సంవత్సరంలో ఈ సినిమా థియేటర్లలో విడుదలయ్యే ఛాన్స్ అయితే ఉంది.దేవర సీక్వెల్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ చేయాలని ఫ్యాన్స్ భావిస్తుండటం గమనార్హం. దేవర సీక్వెల్ పై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. దేవర2 మూవీ ఒకింత భారీ బడ్జెట్ తో తెరకెక్కే ఛాన్స్ అయితే ఉంది. దేవర సినిమా1 సక్సెస్ సాధించిన నేపథ్యంలో దేవర2 సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి.దేవర1 సినిమా రెండు రోజుల్లో 124 కోట్ల రూపాయల షేర్ కలెక్షన్లు సాధించింది. మరో 50 కోట్ల రూపాయల షేర్ కలెక్షన్లను సొంతం చేసుకుంటే ఈ సినిమా అన్ని ఏరియాలలో బ్రేక్ ఈవెన్ అయ్యే అవకాశాలు ఉంటాయి. దేవర1 సినిమాతో కొరటాల శివకు పూర్వ వైభవం వచ్చినట్టేనని చెప్పవచ్చు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంగం అధ్యక్షునిగా బరిలో కట్కూరి శ్రీనివాస్



**వేములవాడ సెప్టెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షునిగా బరిలో ఉన్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా కట్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పుడు జరగబోయే జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎలక్షన్లో తను నిలబడుతున్నానని రాజన్న సిరిసిల్ల జిల్లా కు సంబంధించిన అన్ని మండలాల ఆర్యవైశ్యులకు తాను అండగా నిలుస్తానని మరియు రాజకీయపరంగా చూసినట్లయితే అన్ని రంగాలలో ముందున్నట్లు తెలియజేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు తమకు సహకరించినట్లయితే ఇంకా అభివృద్ధి బాటలో ముందుకు తీసుకు వెళ్తానని అన్ని రంగాలలో ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మరియు నెక్స్ట్ మంత్ 13 వ తారీకు జరిగే ఎలక్షన్లలో తమకు అందరూ ఓటు వేసి మద్దతు తెలుపగలరని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు. రేని కింది అశోక్, కొత్త అనిల్, నరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కటకం సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంప మారుతి, చీకోటి శ్రీనివాస్, నగుబోతు రవీందర్, రఘురాం, రమణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసెట్టి రవీందర్, తనుగుల కిషన్, బచ్చు వెంకటేశం, సిద్ధం శెట్టి వేణు, కటకం శ్రీనివాస్, చీకోటి నాగరాజ్, చీకోటి రమేష్, చీకోటి శ్రీనివాస్, ఆర్యవైశ్య పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## అందరి చూపు దిశగా కట్కూరి శ్రీనివాస్ వైపు...



**-ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం నిరంతర కృషి చేస్తానని హామీ...**
**-ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షునిగా గెలిపించుకుంటామంటున్న ఆర్యవైశ్యులు...**
**వేములవాడ సెప్టెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికల్లో నిలబడ్డ వేములవాడ పట్టణానికి చెందిన కట్కూరి శ్రీనివాస్ ను గెలిపించుకుంటామని ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో అంటున్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని ఆయన వాగ్దానం చేస్తున్నారు. జిల్లా అధ్యక్షునిగా గెలుపు దిశలో కట్కూరి శ్రీనివాస్ ఉండడం పట్ల ఆర్యవైశ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రాబోవు ఎన్నికల్లో కట్కూరి శ్రీనివాస్ గెలుపు ఖాయమని, భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆర్యవైశ్యులు ముందే ప్రకటించడం విశేషం.

# ఈ దసరాకు దుమ్ము దుమారమే

## హరిహర వీరమల్లు నుంచి క్రేజీ అప్‌డేట్..




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓ వైపు రాజకీయాలతో బిజీగా ఉన్నారు. డిప్యూటీ సీఎంగా పదవి బాధ్యతలు స్వీకరించిన చాలా బిజీగా గడుపుతున్నారు. ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ లైనప్ చేసిన లు మధ్యలోనే ఆగిపోయాయి.ఇక ఇప్పుడు ఆ లను పట్టాలెక్కించనున్నారు పవర్ స్టార్. పవన్ కళ్యాణ్ లైనప్ చేసిన ల్లో హరిహరవీరమల్లు ఒకటి. క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చాలా కాలంగా షూటింగ్ జరుపుకుంటుంది. హిస్టారికల్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ లో పవన్ కళ్యాణ్ బందిపోటుగా నటించనున్నారు. ఈ షూటింగ్ 70 శాతం పూర్తయ్యింది. అయితే ఈ షూటింగ్ వివిధ కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది.ఇక ఇప్పుడు . పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీ అవ్వడం వల్ల వాయిదా పడింది.కాగా ఇప్పుడు ఈ షూటింగ్ స్పీడ్ పెంచనున్నారు. వీలైనంత త్వరగా హరిహరవీరమల్లు ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు పవన్ అభిమానులకు మంచి కిక్ ఇచ్చే న్యూస్ ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. హరిహరవీరమల్లు నుంచి త్వరలో ఓ క్రేజీ అప్డేట్ రానుందని తెలుస్తోంది. ఇటీవలే పవన్ షూటింగ్ లో జాయిన్ అయ్యారు. ఇటీవలే మంగళగిరిలోనే ఈ కోసం సెట్ ను ఏర్పాటు చేశారు. ఆ సెట్‌లో పవన్ పై కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుపుతున్నారు.కాగా ఈ దసరాకు హరిహర వీరమల్లు నుంచి మొదటి పాట రాబోతుందని తెలుస్తోంది. హరిహరవీరమల్లు కు కీరవాణి అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఈ లో అదిరిపోయే సాంగ్స్ ఉంటాయని తెలుస్తోంది. త్వరలోనే హరిహరవీరమల్లు నుంచి మొదటి సాంగ్ ను విడుదల చేయనున్నారని తెలుస్తోంది. ఇక హరిహరవీరమల్లు లో చాలా మంది నటిస్తున్నారని తెలుస్తోంది. ఈ ను క్రిష్ పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఈ లో పవన్ కు జోడిగా నిధి అగర్వాల్ నటిస్తుంది. అలాగే హరిహరవీరమల్లు ను రెండు భాగాలుగా తీసుకురానున్నారు. మొదటి పార్ట్‌ను వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు.